సుఫల అక్షరం
www.aksharamtelugudaily.com
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శనివారం, 25 మే 2024 పేజీలు : 4

## పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



- జూన్ 3వ తేదీ నుండి జూన్ 13 వరకు పది సప్లమెంటరీ పరీక్షలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు జిల్లా అదనపు కలెక్టర్ : వేణుగోపాల్

2లో..



# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలి..

- ఈ సీటు మళ్లీ బీఆర్ఎస్‌దే ..
- ప్రతి గ్రాడ్యుయేట్ గడప తట్టండి..
- కాంగ్రెస్ పాలన వద్దంటున్న ప్రజలు..
- హైదరాబాద్ లేని తెలంగాణ తల లేని మొండెం లాంటిది..
- మళ్లీ మరో 10 ఏళ్ళు ఉమ్మడి రాజధానిగా చేసే కుట్ర..
- రైతు బిడ్డను గెలిపించండి..
- నామ నాగేశ్వరరావు, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమలరాజు, కొండబాల కోటేశ్వరరావు

గ్రాడ్యుయేట్ సోదరులు తమ ఓటే ఆయుధంగా మల్చి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అబద్ధాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్టభద్రులకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజ యాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సత్తుపల్లి, బోనకల్ లో పట్ట భద్రులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.సమాజానికి సేవ చేయాలనే తలంపుతో వచ్చిన రాకేష్ రెడ్డి ని దండిగా దీవించి, ఆశీర్వదించి శాసన మండలి కి పంపిస్తే నేను అసెంబ్లీలో, ఆయన శాసన మండలి లో ప్రజా సమస్యలపై ప్రభుత్వం తో కొట్లాడతామని చెప్పారు. ఎప్పుడూ బీఆర్ఎస్ గెలిచే ఈ సీటు ను మళ్లీ బీఆర్ఎస్సే గెలవబోతుందని స్పష్టం చేశారు.

2లో..

ఖమ్మం /తల్లాడ
(అక్షరంన్యూస్ )

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**




**ఖమ్మం/ తల్లాడ మే 24 (అక్షరంన్యూస్):** నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన డీలర్లు, విత్తన సరఫరా ఏజెన్సీ లు, విత్తన డిస్ట్రిబ్యూటర్ లతో కలెక్టర్ అవగాహన, సమాయత్తపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రటించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు.

2లో..

# సస్పెండ్ చేయాలి

- తాండూర్ పోలీస్ స్టేషన్లో విద్యార్థి నాయకుడుపై దాడి చేసిన కానిస్టేబుల్ సత్తార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి
- అతడికి వత్తాసు పలికిన ఎస్సై కాశీనాథ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి
- ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల డిమాండ్.



2లో..

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి



**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి.కళావతి బాయి...**

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.మహబూబాబాద్ జిల్లా,మహబూబాబాద్ మండలం లోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి సందర్శించారు. ఈ సందర్బంగా డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని అన్నారు.నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిరసనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని అన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూవ్యాధులు ప్రబలకుండా చూసుకోవడాని ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సి సెక్షన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించి సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో

మిగతా2 లో..

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రతి శుక్రవారం డ్రై డెను పాటించాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ :శిరీష**







**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ మే.24 / అక్షరం న్యూస్:** వాతావరణ మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ .శిరీష అన్నారు. శుక్రవారం ఎంపీ బంజరలోని సోంపల్లి గ్రామాన్ని డిఎం.హెచ్.ఓ శిరీష సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలో వాడలను పరిశీలించి అక్కడి ప్రజలను సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం అక్కడి పరిసరాల్లో నీటి తొట్లలో ఉన్న నీటిని పరిశీలించి శుభ్రం చేపించారు. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ,ప్రతి శుక్రవారం డ్రైడే ను పాటించాలని. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే దెగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను కలిసి రక్త నమూనాలు సేకరించి వెంటనే చికిత్సలు పొందాలని సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 30 వార్డులో విస్తృత ప్రచారం

**- బ్లాక్ మెయిల్ చేసే వాళ్ళు కావాలా పట్టభద్రుల కోసం పోరాడే వారు కావాలా పోస్టాఫీస్ :వాసు, కూసన సంధ్య**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మే.24 /అక్షరం న్యూస్:** డబ్బు సంపాదనే ధ్యేయంగా బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధ చెప్పాలని 30వ వార్డు బీఆర్ఎస్ నాయకులు వాసు ,కూసన సంధ్య దంపతులు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు.రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 30 వార్డులోని పట్టభద్రులను కలిసి ఓటు ను అభ్యర్థించారు.

# శాసనమండలికి తీన్మార్ మల్లన్న అర్హుడు





**- ఉద్యోగుల క్షేత్రాల్లో సిపిఐ విస్తృత ప్రచారం**

**- మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన ఎస్.కే.సాబీర్ పాషా**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.24/ అక్షరం న్యూస్:** ప్రజలపక్షాన తన గళం విప్పుతూ ప్రజా వ్యతిరేక పాలకులను నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న శాసన మండలిలో అడుగుపెట్టేందుకు అన్నివిధాలా అర్హుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగుల క్షేత్రాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, సింగరేణి ప్రధాన ఆస్పత్రి, ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో పట్టభద్రులు కలిసి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీ కరపత్రాలు, నమూనా బ్యాలెట్లు అందించారు. ప్రచారం కార్యక్ర మంలో పాల్గొన్న సాబీర్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ ఎస్ నుంచి పోటీ చేస్తున్నవారు అతిధి అభ్యర్థులని, ఓడిపోతే ఇండ్లకు, గెలిస్తే రాజధానికి పరిమితమయ్యే ఇలాంటి వారి వల్ల పట్టభద్రులకు ఎలాంటి న్యాయం జరగదని అన్నారు. సిపిఐ, కాంగ్రెస్ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, వట్టికొండ మల్లికార్జున్ రావు, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, కోటిరెడ్డి, మునిగడప వెంకటేశ్వర్లు, ఎస్ వి రమణమూర్తి, రత్నకుమారి, లక్ష్మీప్రసన్న, కిష్టాఫర్, యూసఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, ఫహీమ్, ఖయూమ్, భాగ్యలక్ష్మి, భూపేష్, జహీర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఉపయోగంపై రైతులకు అవగాహన




**కరీంనగర్/సైదాపూర్,మే24(అక్షరం న్యూస్):** మండలంలోని రామచంద్రాపూర్ గ్రామ రైతులకు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బిసిఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త మమత మాట్లాడుతూ.. రైతులు ఈ వేసవిలో తప్పకుండ భూసార (మట్టి )పరీక్షలు చేయించుకోవాలని,వాటిలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని,దీని వల్ల ఎరువుల వినియోగం అవసరం ఉన్నంత వరకే వాడడం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి నేల కాలుష్యం తగ్గుతుందని,రైతులు ఈ వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలని,పశువుల పెంటలు,చెరువు మట్టి వేసుకోవాలని,మందులు పెట్టించుకోవాలని,పచ్చిరొట్ట ఎరువులు జీలుగ,జనుము పిల్లిపెసర,నవధాన్యాలు మొదలగునవి చల్లుకొని పూత దశలో వాటిని కలియ దున్నుకోవడం పత్తి, మొక్కజొన్న వ్యర్థాలను కలియదున్నడం,జీవన ఎరువులు,వర్మీకంపోస్ట్,వేస్ట్ డికంపోజర్ వాడడం వల్ల భూసారం పెరుగుతుందని అవగహన కల్పించారు.వివిధ పంటలల్లో ఎండు తెగులు నివారణకు ట్రైకో డెర్మావిరిడీని పశువులపెంటలో కలుపుకొని తేమ ఉన్నప్పుడు భూమి లో చల్లుకొని కలియ దున్నుకోవాలని,భూసార పరీక్షల కొరకు రైతులు తీసుకొని వచ్చిన మట్టిని రైతుల సమక్షంలో పరీక్షలు చేసి రైతులందరికి పరీక్షల ఫలితాలు వెంటనే ఇచ్చి అన్ని వివరాలు తెలిపారు.పై విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణం కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది రజిత,సోనీ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి

**- డాక్టర్ శ్రీనివాస్ మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్...**



**మహబూబాబాద్/గార్ల /మే 24/అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచేఅందుకు కృషి చేయాలని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ నందు జిల్లా ఆసుపత్రి గైనకాలజిస్టు, తెలంగాణా వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సూపర్డెంట్లు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు ప్రోగ్రాం అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహబూబాబాద్ జిల్లా లో సాధారణ ప్రసవాలను పెంచి మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రం లో ఉన్నత స్థానంలో వుంచాలని పేర్కొన్నారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ వెంకట్ రాములు మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లోని సిబ్బంది మహిళ గర్భం ధరించి నప్పటి నుండి ప్రసవం జరిగే వరకు సాధారణ ప్రసవాల కొరకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఆయన తెలిపారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇచ్చి నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని ఇకముందు కూడా తమ వంతు కృషిచేసి సాధారణ ప్రసవాలను పెంచేందుకు తోడ్పాటున అందిస్తామని తెలిపారు.జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను తీసుకువచ్చే ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమన్వయ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్ రాములు, గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ చింతా రమేష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ అంబరీష, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్, ప్రబుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్టులు డాక్టర్ శ్రీవిద్య అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ దీప్తి, డాక్టర్ కరుణాకర్ అసోసియేట్ ప్రొఫెసర్ పీడియాట్రిక్స్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ హక్కులను సాధించుకుందాం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.24 /అక్షరం న్యూస్: ఈనెల 27వ తేదీన జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక ఆన్ లైన్ అకాడమీ మరియు అశోక్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు లక్షలాది మంది నిరుద్యోగ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై పాలకవర్గాన్ని ప్రశ్నించే గొంతుక అశోక్ సార్ కు బహుజన్ సమాజ్ పార్టీ పూర్తిగా మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కామేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అశోక అకాడమీ ద్వారా ప్రతి ఒక్క గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు కేవలం ఒక్క రూపాయికే విద్యను అందించారని , 2 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా తెలంగాణ చరిత్రను బోధించిన వ్యక్తి అని, గత రెండున్నర సంవత్సరాలుగా నిరుద్యోగ యువతకు ఏ విధమైన సమస్యలు ఉత్పన్నమైన వెంటనే ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారని, అదేవిధంగా గ్రూప్ టు పరీక్షలు రద్దు చేయాలని దీక్షలు చేపట్టగా గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి చర్లపల్లి జైలుకు తరలించారని, అటువంటి వ్యక్తిని గెలిపించుకొని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. జీవో నెంబర్ 46 తొలగింపునకు



ఆమరణ నిరాహార దీక్ష చేసిన వ్యక్తి అశోక్ అని జీవో నెంబర్ 317 రద్దు చేయాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రులందరూ ఓటింగ్ లో పాల్గొని నిజాయితీగల అశోక్ సార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, గ్రామ, బూత్ స్థాయి నాయకులు అందరూ కూడా ప్రతి ఓటరును కలిసి అశోక్ సార్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సుఖేష్, మహమ్మద్ గౌస్, రవిచంద్ర,బోయ వెంకట్, గుగులోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి ..

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్య నారాయణ**



**ఖమ్మం/తల్లాడ మే 24 (అక్షరంన్యూస్):** ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కామేపల్లి మండలంలోని సాతాని గూడెం బాసిత్ నగర్, జగన్నాథ్ తండా, టేకులపల్లి, మద్దులపల్లి గ్రామాలలో పర్యటించి పట్టభద్రులను కలిసి చైతన్య స్ఫూర్తిగా నిలిచిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పట్టభద్రుల సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలు నుండి తన సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ కెసిఆర్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర వహించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, రెండు సంవత్సరముల క్రితం టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి పై ఇండిపెండెంట్ గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని, ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న ను గెలిపించుకొని శాసనమండలికి పంపించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. గతంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అధికార పార్టీ అక్రమ కేసులు బనాయించి మల్లన్న ను జైలుకు పంపించడం జరిగిందని, ఇప్పటికీ పోలీస్ స్టేషన్ లకు కోర్టుకి వాయిదాలకు తిరుగుతూ వున్నాడని, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ ఈనాటికీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు దగ్గరవుతున్న మల్లన్న కు పట్టభద్రులంతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా మల్లి బాబు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, దమ్మాలపాటి రాంబాబు కీసర నర్సిరెడ్డి, ఎంపీటీసీలు జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య గ్రబు నాయక్, రడబోతు గోపిరెడ్డి, ఇమ్మడి రామనాథం కాట్రాల వీరబాబు, మాలోత్ బావ్ సింగ్,భూక్య కిషన్ బానోత్ రాందాస్, జాజిరి రాము, వీరన్న దుబాయ్ రవి, కోలం రమేష్, ధరావత్ బాబు గుగులోత్ కుమార్, సూర నాగేశ్వరరావు ధరావత్ బాబు, కన్నబోయిన శ్రీను, మరియు సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలను ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరకే విక్రయించాలి

**- విత్తనాలు కొరత సృష్టించరాదు**
**- రైతులు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి**
**- అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలు అమ్మినట్లు గుర్తిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.**
**- స్టాక్ బోర్డుపై స్టాక్ వివరాలు నమోదు చేయాలి.**
**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్**



**వికారాబాద్, మే 24, అక్షరం న్యూస్ :** ప్రతి విత్తనాలను రైతులకు భారత ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారం విక్రయించాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఎలాంటి కంపెనీలైన నిర్దేశించినధర కంటే ఎక్కువగా విక్రయించరాదని అన్నారు. విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, విడిగా, గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను విక్రయించరాదని, ప్రత్తి విత్తన సంచి మీద జిఈఏసి సంఖ్య లేనివి ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని, క్రయ విక్రయాలను ఎప్పటికప్పుడు దస్త్రాలలో నమోదు చేయాలనిచేసి, స్టాక్ బోర్డు పై ఎప్పటికప్పుడు నిలువ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకలను అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందాని ఆయన హెచ్చరించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్తి విత్తనాల గరిష్ట ధర బిజి -1కి 635 రూపాయలు, బిజి 2 కి 864 రూపాయలుగా నిర్ధారించడం జరిగిందని ఆయన అన్నారు.రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన ప్రత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని లేబుల్ సంఖ్య, లాట్ సంఖ్య, కాలపరిమితి తేదీ తో పాటు జిఇఏసి సంఖ్య వంటి వివరములతో ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్ లను మాత్రమే అధీకృత విత్తన డీలర్ వద్ద విత్తనాలను కొనాలని ఆయన సూచించారు. విత్తనాలు కొన్న పిదప రశీదును పొందాలని, పంట కాలం పూర్తి అయ్యేంతవరకు రసీదును జాగ్రత్త పరిచాలని ఆయన రైతులకు సూచించారు. ప్రత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతుల దృష్టికి వస్తే నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలోని విత్తన షాప్ డీలర్లు అందరు తప్పనిసరిగా రైతులకు అమ్మిన వివరములు రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్ లను తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.దగ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను, లూజ్ ప్రత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే మండల వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద ఉన్న నిల్వను స్వాదీనం చేసుకోవడంతో పాటు, వారిపై పి.డి యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20,000/-ఆర్థిక సాయం




**ఖమ్మం/ వైరా మే 24 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో ఇటీవల కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న వైరా బోడేపూడి కాలనీ కి చెందిన నిమ్మకాయల మానస కు వైద్య ఖర్చుల నిమిత్తం 20,000/-రూపాయల ఆర్థికసహాయం సుధాకర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మరియు లయన్ ఉంద్రు వరలక్ష్మి శ్యామ్ బాబు వారు అందించారు. ఈ కార్యక్రమములో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గారు మాట్లాడుతూ ఇప్పటివరకు చాల మంది పేషంట్స్ కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాము అని తెలిపారు.ఈ కార్యక్రమములో జిఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ముళ్ళపాటి సీతారాములు, సుధాకర్, ఎనమద్ది శ్రీను, బుచ్చి రామారావు, జాలా పుల్లారావు, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న అశోక్ గౌడ్



**మెదక్ బ్యూరో, కౌడిపల్లి, మే24(అక్షరం న్యూస్):**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని తునికి గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద లాస్య చందు దంపతుల కూతురి తన్మై తొట్టెల కార్యక్రమానికి శుక్రవారం బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ హాజరై చిన్నారి తన్మయిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ నరసింహులు గౌడ్ వీరస్వామి గౌడ్ లింగం గౌడ్ రాజు గౌడ్ యాదగిరి గౌడ్ సలీం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ గా గంగవరపు కిషన్..



**ఖమ్మం/ వైరా మే 24 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో ఎం కె పీపుల్స్ ప్లాజా నందు జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని 2024-2025 లయన్ స్టిక్ ఇయర్ కు వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు గా లయన్ తోటకూర శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ గా లయన్ గంగవరపు కిషన్ కార్యదర్శి గా లయన్ జాలా పుల్లారావు కోశాధికారి గా లయన్ వుయ్యూరు రామకృష్ణ ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈసందర్భం గా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, ఎనమద్ది శ్రీను, బుచ్చి రామారావు, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.